


నవభూమి
జిల్లా అనుబంధం
30 అక్టోబర్,2024 బుధవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in


## సేవలు అందించాలి



3

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ


3

# ఇంతకూ ఆదోనిలో మగాడు ఎవడ్రా బుజ్జీ..!?

మేసా డేవిడ్-రీజినల్ కోఆర్డినేటర్

**ఆదోని, అక్టోబరు 29(నవభూమి ప్రతినిధి) :** ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంఎల్ఏ డా. పార్థసారథి ఎన్‌డీఏ కూటమి తరపున పోటీ చేసిన గెలిచి నేటికి 140 రోజులు దాటాయి. ఆయన గెలుపే ఒక సంచలనం. ఆయనది ఊరు కాని ఊరు. స్వంత నియోజకవర్గం మదనపల్లి. సార్వత్రిక ఎన్నికలు ఇంకో పదిహేను రోజులు ఉండగా కూటమి అభ్యర్థిగా అసెంబ్లీ టిక్కెట్టుతో ఆదోనిలో అడుగుపెట్టి పోటీ చేసి రాజకీయ ప్రత్యర్థులెవ్వరూ ఊహించని విధంగా గెలుపును సొంతం చేసుకున్నారు ఎంఎల్ఏ డా. పార్థసారథి!! ఆదోనిలో బీజేపీ అభ్యర్థి గెలిచే ఛాన్సే లేదు. కారణం ఇక్కడ మైనార్టీలు ఎక్కువ. బీజేపీకి ఆదరణ తక్కువ. మరి ఎలా గెలిచారు? ఆయన గెలుపు వెనుక 'సాంకేతిక' కారణాలు ఏమైనా పనిచేసి అధికారంలోకి వచ్చారా? లేక నిజమైన ప్రజాతీర్పా? ఏది ఏమైతేనేమి పార్థసారథి ఆదోనిలో ఎంఎల్ఏగా అధికారంలోకి వచ్చేశారు. 15 సంవత్సరాలు ఆదోని తెదేపా ఎంఎల్ఏగా మీనాక్షినాయుడు పరిపాలన చేసినా, మరో 15 సంత్సరాలు వైసీపీ ఎంఎల్ఏ సాయిప్రసాద్ రెడ్డి ఎంఎల్‌గా పనిచేసినా వారిద్దరిని మట్టి కరిపించారు. ఆదోని నియోజకవర్గంపై పట్టున్న తెదేపా అభ్యర్థి మీనాక్షినాయుడు ఎన్నికల్లో టిక్కెట్టును అధిష్టానం నుండి తెచ్చుకోవడంలో ఫెయిల్! ఆయన చెవిలో చంద్రబాబు 'పువ్వు' పెట్టారు. ఇక్కడే మీనాక్షినాయుడు మానసికంగా కృంగిపోయారు. కూటమి అభ్యర్థి కావడంతో బీజేపీ అభ్యర్థి పార్థ సారథితో మీనాక్షినాయుడు కలసి పనిచేయక తప్పలేదు. గెలిపించుకోక తప్పలేదు. పార్థసారథి గెలిచినప్పటి నుండి మీనాక్షినాయుడుతో పొసగడం లేదు. ఒకరి మీద ఒకరు చిందులు తొక్కుతూనే ఉన్నారు. బహిరంగ సవాళ్లను విసురుకుంటున్నారు. డా. పార్థ రాక.. గెలుపుతో ఆదోని పొలిటికల్ సీన్ మొత్తం మారిపోయింది. డా. పార్థదే అన్నింటా పైచేయి అయింది. బీజేపీ గెలవాల్సిన సీటు ఆదోని కానే కాదు. మరి ఎలా గెలిచిందనుకుంటే మీనాక్షినాయుడు, సాయిప్రసాద్ రెడ్డి ఒక్కొక్కరు పదిహేను ఏళ్లు చొప్పున ఎంఎల్ఏలుగా వెలగబెట్టినా ఆదోని నియోజకవర్గ ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. ఇన్నాళ్లు ప్రజలకుమూడో ఛాన్స్ లేక వారిద్దరిలో ఎవరినో ఒకరిని ఎంఎల్ఏగా ఎన్నుకునేవారు. వారిద్దరిని ఎదిరించి రాజకీయ బరిలో దిగే మగాడు ఇన్నాళ్లకు రావడంతో





ప్రజలు పార్టీలకు అతీతంగా .. మతాలకు అతీతంగా డా. పార్థను ఎంఎల్‌గా గెలిపించుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆదోనిలో ఎటు చూసినా భూకబ్జాలు..దౌర్జన్యాలే! వాటితోనే విసిగిపోయిన ప్రజలు ఐదేళ్లు మౌనంగా ఉండిపోయారు. అయితే మౌనం అంగీకారం కాదు చేతిలో దాచుకున్న కారం. సమయం చూసి ఐదేళ్ల తర్వాత ప్రజలు నాయకుడి కంట్లో కొట్టారు. తమ ప్రతీకారం తీర్చుకున్నారు. పార్థకు పట్టం కట్టారు. ““ఆదోని పట్టణాన్ని కబ్జాల నుండి విడిపిస్తానని.. నాయకుల దౌర్జన్యాలకు చరమగీతం పాడతానం”టూ ఎన్నికల హామీలను ఊదరగొట్టిన డాక్టర్ పార్థ మాటను నిలబెట్టుకున్నాడు. కూటమిలో భాగస్థుల్కైన తెదేపా నాయకుడు, మాజీ ఎంఎల్ఏ మీనాక్షినాయుడు, చోటా మోటా నాయకులను పూర్తిగా పక్కకు నెట్టేశాడు డా.పార్థ! దిక్కు తోచలేదు టీడీపీకి. “ మేం మద్దతు ఇవ్వకపోతే



నువ్వు గెలిచేవాడివా..” అంటూ ఎద్దేవ చేశారు. కాదు ఏడుస్తున్నారు టీడీపీ నాయకులు. “నువ్వు గెలిపించడం ఏమిటీ.. నాకు టీడీపీ వారు మాత్రమే ఓట్లు వేస్తే గెలిచానా..ఇది హాస్యాస్పదం..” అంటూ బీజేపీఎంఎల్ఏ డా. పార్థసారథి టీడీపీ నాయకులపై పెన్ కౌంటర్‌కు దిగారు. మరోవైపు ప్రజల మధ్య రోజు తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకుంటూ రోజు రోజుకు ప్రజల ఆదరాభిమానాలను మూట గట్టుకుంటున్నాడు డాక్టర్ పార్థసారథి. ముఖ్యంగా తానుబీజేపీ ఎంఎల్ఏ అయినప్పటికీ మసీదులు, చర్చీలు సందర్శిస్తూ మైనార్టీల ప్రేమాభిమానాలను చూరగొంటున్నారు.అటు మీనాక్షినాయుడు.. ఇటుసాయి ప్రసాద్ రెడ్డికి మింగుడుపడటం లేదు. ముఖ్యంగా నిత్యం వైసీపీ మాజీ ఎంఎల్ఏ సాయిప్రసాద్ రెడ్డి భూకబ్జాల పర్వంపై ధ్వజమెత్తుతూ సాయిపై నేరుగా తన మాటల తుటాలతో ఫైర్ అవుతున్నారు. తను పక్కా బీదల మనిషిగా, ప్రజలకు తన ప్రొగ్రెస్ రిపోర్టును ఎప్పటికప్పుడు ఇస్తున్నారు. ఆదోని మున్సిపాలిటి వైసీపీ చైర్ పర్సన్‌ను తన పార్టీలోకి తిప్పుకోవడంలో కూడా డా.పార్థసారథి సక్సెస్ అయ్యారు. అటు తెలుగుదేశం వాళ్లను ..ఇటు వైసీపీ వాళ్లను రాజకీయంగా ముప్పుతిప్పలు పెడుతున్న డా.పార్థకు ఓ రోజు పంటి కింద రాయిలా తన స్నేహితుడు డాక్టరొకరు చేసిన భూకబ్జా వెలుగులోకి వచ్చింది. ఇక అంతే! అటు టీడీపీ..ఇటు వైసీపీ పార్టీల వాళ్లు విమర్శల రాళ్లను డా. పార్థసారథిపై సోషల్ మీడియా ద్వారా బలంగా విసిరారు. దీంతో కంగుతిన్న డా. పార్థసారథి వెంటనే సబ్ రిజిస్ట్రార్ అధికారులను పిలిపించి విచారణ చేసారు. అది కబ్జా అని తేలడంతో వెంటనే రద్దు చేయమని డా. పార్థసిఫారసు చేసారు. అధికారులు చేసేశారు. రాష్ట్రంలో ఏ ఎంఎల్ఏ చేయనివిధంగా కబ్జాదారుల చేతిలోకి వెళ్లిన భూమిని 48 గంటల్లో తాను విడిపించానని, మరి సాయిప్రసాద్ రెడ్డి గాని మరే నాయకుడు గాని తన మాదిరి భూకబ్జాలను విడిపిస్తారా అని ఛాలెంజ్ విసిరాడు డా.పార్థసారథి! ఈ ఒక్కసంఘటనతో “ మగడాంటే వీడ్రా బుజ్జీ..” అనే ప్రశంసల వర్షం కురుస్తోంది. మరోవైపు తన స్నేహితుడు చేసిన భూకబ్జా ఎంఎల్ఏకు తెలియకుండా సదరు డాక్టర్ భూకబ్జాదారుడి అవతారం ఎత్తుతారా అంటూ మరోవైపు విమర్శల వడగండ్లు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను ఎంఎల్ఏ డా. పార్థసారథి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు తొలగించడం ప్రారంభించారు. దీంతో చిరు వ్యాపారులు లబోదిబోమంటున్నారు. శాపనార్థాలు మొదలుపెట్టారు. ఎంఎల్ఏ మగాడు అయితే నడిబడ్డున ఉన్న శ్రీనివాసభవన్ ఎన్‌క్రోచ్‌మెంట్‌ను పడగొట్టమను... రోజు కూలి చేసుకునే మా మీదనా కూల్చివేతలు.. తన స్నేహితుడి భూకబ్జా వెలుగులోకి రావడంతో డైవర్షన్ పాలిటిక్స్ ముసుగులో ఈ కూల్చివేతలు అంటూ తిట్లదండకం మొదలెట్టారు. ఈ నేపథ్యంలోనే అధికారంలో పార్థసారథి ఉన్నా.. మీనాక్షినాయుడు ఉన్నా... డా. పార్థసారథి ఉన్నా.. వారందరి కూల్చివేతల ప్రతాపం బీదల కట్టడాల పైనే! మరి శ్రీనివాసభవన్ భవంతిని కూల్చే మగాడు ఎవడ్రా బుజ్జీ...? అంటూ సటయిర్లు పేలుతున్నాయి. ఇంతకూ డా. పార్థసారది స్నేహితుడు చేసిన భూకబ్జా ...ఎంఎల్ఏ జోక్యం.. వెనువెంటనే రద్దు.. వీటన్నింటి వెనుక జవాబులు దొరకని ప్రశ్నలు నవభూమి రీజినల్ కో ఆర్డినేటర్ మేసా డేవిడ్ కలం నుండి రేపు జాలువారనున్నాయి. రేపు దేశమంతటా దీపావళి... ఆదోని ప్రజలకు మాత్రం చీకటి వెలుగుల రంగేళి...నాయకులకు మాత్రం భూచక్రాల్లాంటీ భూకబ్జాలే దీపావళి!! రేపటి సంచిక కోసం ఎదురుచూడండి.

# ఎస్సీ బీసీ మైనారిటీ ఎస్టీ విద్యావంతులతో సమన్వయం

## 4 వేల మంది పట్టభద్రుల విద్యార్థులతో పట్టభద్రుల గ్రూప్ ఏర్పాటు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఓటమికి ప్రణాళిక



**దెందులూరు అక్టోబర్ 29 నవభూమి** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలే విధంగా ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీ వర్గాల్లో ఉన్న పట్టభద్రులందర్నీ సమన్వయం చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థిని ఓడించేందుకు కృషి చేస్తామని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం సూర్యనారాయణ అన్నారు. ప్రణాళిక బద్ధంగా అన్ని పరిస్థితులను వివరించి రాబోయే పట్టబద్రులఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమి అభ్యర్థిని ఓడించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు .మంగళవారం ఏలూరు యాదవ్ కళ్యాణ్ మండపంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులై అధిక శాతం ఓట్లు కలిగిన ఎస్సీ బీసీ మైనారిటీ ఎస్టీ వర్గాలు ఐక్యత లేకపోవడం విజయం సాధించలేకపోవడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర జనాభాలో పాలించే శక్తి వనరులు అన్ని పుష్కలంగా ఉన్న ఒక్క ఐక్యత లోపించటంతోనే దశాబ్దాలుగా ఎస్సీ బీసీ మైనారిటీ ఎస్టీ వర్గాలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో వెనుకబాటుతనంతో పాటు అణిచివేతకు గురవుతున్నారు అన్నారు. ఈ పరిస్థితులు మారాలని విద్యావంతులైన పట్టభద్రులు భవిష్యత్తు భద్రత అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ సమిష్టిగా కూటమి అభ్యర్థి నీ ఓడించాలన్నారు. ఐక్యత ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదని విజ్ఞులైన పట్టబద్ధరులు ఆలోచించి నిర్ణయం తీసుకొని పైనుంచాలన్నారు ఇందుకుగాను తన వంతు కర్తవ్యం గా తన పూర్వ విద్యార్థులు 4 వేల మందితో పట్టభద్రుల వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేశానన్నారు వైఎస్ఆర్సిపి లో ఉన్న పట్టభద్రులు సైతం అధికంగా వాటర్ గా చేర్చేందుకు అందరితో కలిసి కృషి చేస్తున్నామన్నారు.

# పట్ట భద్రులను ఓటర్లుగా నమోదు చేయించండి

**కొత్తపేట,నవభూమి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్నందున కొత్త పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పల్లి ఏసు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తపేట మండలంలోని వానపల్లి బిళ్లకూరు మోడేకూరు అవిడి పలివెల గ్రామాలకు కంఠంశెట్టి శ్రీనివాస్ పల్లి ఏసు రెడ్డి తాతాజీ గుబ్బల మూర్తి సిద్దాబత్తుల బహుదూర్ తదితరులు గ్రామాలకు తరలివెళ్లి నాయకులను కలిసి నమూనా పత్రాలను అందించారు. పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడానికి పట్టభద్రులకు సహకరించాలని వారిని కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని మనవి చేశారు..



## గాలాయగూడెం పంచాయతీ కార్యాలయానికి

# కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ అందజేత

**దెందులూరు అక్టోబర్ 29 నవభూమి** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన దాత పూజారి సర్వేశ్వరరావు కుమారుడు జనసేన దెందులూరు నియోజకవర్గ నాయకులు. స్టార్ దమ్ బిర్యాని రెస్టారెంట్ అధినేత పూజారి సీతారాం తన సొంత నగదుతో కొనుగోలు చేసిన త్రాగునీటి కూలింగ్ వాటర్ ఫ్రిజ్ ను గాలాయగూడెం గ్రామపంచాయతీ సచివాలయానికి దెందులూరు తాసిల్దార్ సుమతి.గ్రామ సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు. పంచాయతీకి దాత పూజారి సీతారాం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు. జనసేన పంచాయతీ వార్డు మెంబర్ పూజారి వెంకటరత్నం నాయుడు. భారతీయ జనతా పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్. నాయకులు పూజారి అచ్చిబాబు పూజారి యుగంధర్ అక్కల సీతారామయ్య డోర్నేపల్లి రమేష్ పూజారి యుగంధర్. కొండలరావు. సర్వేశ్వరరావు.



తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేయాలనే సేవ గుణంతో స్టార్ బిర్యాని దమ్ రెస్టారెంట్ అధినేత పూజారి సీతారాం గాలాయగూడెం గ్రామ దేవత అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయంలో త్రాగునీటి మెంటల్ వాటర్ ఫ్రిజ్ ను అందించడంతోపాటు గాలాయగూడెం గ్రామ పంచాయితీ సచివాలయానికి సైతం కార్యాలయానికి వివిధ పనులకు వచ్చే ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి మినరల్ ఫ్రిడ్జ్ ను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన. భాజపా. నాయకులు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## కొణిజర్ల ఆర్సియం సంఘం

# బలమైన సంఘం

- ఆర్ సి ఎం ఏలూరుపీటం వికార్ జనరల్ డాక్టర్ పి .బాల గురు పట్టాభిషేక మహోత్సవం

**దెందులూరు అక్టోబర్ 29 నవభూమి** కొణిజర్ల ఆర్.సి.యం చర్చ్ సిల్వర్ జూబ్లివేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు రెవ ఫాదర్ మోజస్ పుట్టినరోజు పండుగ మంగళవారం కొనిజర్ల వార్ సీఎం చర్చిలో జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వికార్ జనరల్ డాక్టర్ బాల పాతికేళ్ల కిందట ఇటువంటి సౌకర్యాలు లేని రోజుల్లోనే కొణిచర్ల ఆర్సీఎం సంఘం బలమైన ఆర్సిఎం సంఘంగా ఏలూరుపీటంలో గుర్తింపు పొందింది అన్నారు .తాను ఇక్కడ 25 ఏళ్ల కిందట పనిచేసినప్పుడు దివంగత పీఠాధిపతి ములగడ జాన్ సహాయ సహకారాలతో ఆర్సీఎం దేవాలయం నిర్మించడం తాను ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. కొణిచర్ల గ్రామంతో నాకు ప్రత్యేక అనుబంధం ఎప్పుడు ఉందనే ఉంటుందని భావిస్తాను అన్నారు. కొణిజర్ల గ్రామస్తులు సంఘస్తులు 25 ఏళ్లుగా తనపై చూపిస్తున్న అభిమానాలు ప్రేమ ఆప్యాయత అనురాగాలు తనకి మరువలేనన్నారు అనంతరం వేగవరం ఆర్సీఎం పారిస్ ట్రిస్ట్ ఫాదర్ మోజెస్ను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంఘస్తులు యువత . ఆర్ సి ఎం సంఘస్తులు. సభ్యులు అనేకమంది ఫాదర్లు పాల్గొన్నారు



# సంక్షిప్త సవరణ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**నవభుమి – బాపట్ల :** సంక్షిప్త సవరణ ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు విడుదల చేశారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ముసాయిదా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయన విడుదల చేశారు.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.ముసాయిదా ఓటర్ల జాబితా కలెక్టరేట్,అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్వో కార్యాలయాలలో ఉంటుందని,ప్రజలు అక్కడకు వెళ్లి పరిశీలించుకోవచ్చన్నారు.జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదులు చేయవచ్చన్నారు. నమోద్కెన ఫిర్యాదులను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు.ఓటు హక్కు లేని వారంతా ఆర్జీలు సమర్పించవచ్చని,ఓటు హక్కు లేని పక్షంలో వారంతా రేపటి నుంచి నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎన్నికల విభాగం ఇంచార్జ్ పర్యవేక్షకులు షేక్ షఫీ,రాజకీయ పార్టీల నాయకులు రామకృష్ణ,కోటేశ్వరరావు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషన్ మృతి



**వేటపాలెం, అక్టోబర్ 29 (నవభూమి)** వేటపాలెం మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో వివేకానంద కాలనీ నందు మంగళవారం విషాదం చోటుచేసుకుంది. చల్లారెడ్డి పాలెం పంచాయితీలో ప్రైవేట్ ఎలక్ట్రీషన్ గా విధులు నిర్వహిస్తున్న సారెకొక్కు డేనియల్ కరెంటు స్తంభం ఎక్కి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.వీధిలైట్లు మార్చేందుకు డేనియల్ కరెంటు స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో అనుకోకుండా విద్యుత్ సరఫరా రావటంతో షాక్ తగిలి అతను అక్కడికక్కడే కరెంటు వైర్లపై మృతి చెందాడు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాపట్ల పట్టణంలోలక్కీడ్రా ద్వారా దీపావళి బాణాసంచా షాపులను ఎంపిక

**బాపట్ల-నవభూమి:** పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ ఆవరణలో దీపావళి బాణసంచా అమ్మకాలు చేసుకొనుటకు 35 మంది అభ్యర్థులు షాపుల కొరకు దరఖాస్తు చేసుకోగ మంగళవారం లక్కీ డ్రా ద్వారా అధికారులు షాపులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,తహసీల్దార్ సలీమ, పట్టణ సీఐ అహ్మద్ జానీ, అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు, మునాఫ్, టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల్ల శ్రీను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ యువత కార్యదర్శి అడే వంశీ, 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఐనంపూడి సాలెం రాజు, బాపట్ల పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు దారా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అంకిత భావంతో

# సేవలు అందించాలి

### కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, అక్టోబర్ 29 నవభూమి :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నందు మంగళవారం జిల్లా బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యు లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భం గా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ పరమ వధిగా మానవత్వంతో స్వచ్ఛందంగా ప్రత్యేక వాతావరణ సంక్షోభం, మానవ అత్యవసర పరిస్థి తులు విపత్తులో చిక్కుకున్న శరణార్థులకు దయతో కూడి న సేవలను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారాసేవలు అందించాలని బాధి తుల మన్ననలు పొందాలని కార్యవర్గానికి సూచించారు. ఆహార కొరత, ప్రకృతి వైపరీ త్యాలు అంటు వ్యాధులతో అగ్ని ప్రమాదాలతో బాధపడు తూ ఉన్న శ్రీ పేద ప్రజానీకానికి సహాయం చేయుటలో క్రియా శీలకంగా రెడ్ క్రాస్ సేవలు ఉండాలని సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన దృష్టి రక్తాన్ని సేకరించి ప్రాణదానం చేయడం, శరణా ర్థులకు మానవతా దృక్పథం తోసేవలు అందించడంలో కార్యవర్గం పూర్తి సమన్వ యంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలలో స్వచ్ఛంద సేవలు అనే విలు వలకు కట్టుబడి సమాజ హితం కోసం రెడ్ క్రాస్ కార్యవ ర్గం పని చేయాలని సూచిం చారు. రెడ్క్రాస్ సేవల ద్వారా స్వీయ అవగాహన పెంపొం దించుకోవాలన్నారు. ప్రస్తుత తరం తరువాతి తరం మను గడకు అవసరమైన సాంకేతిక తను గురించి తెలియజేయ డం ద్వారా యువతలో ఆత్మ విశ్వాసం, విచక్షణ శక్తిని పెం పొందించాలన్నారు. చిన్ననా టి నుండి సేవా భావ%శీ% అల వర్చేందుకై జిల్లా విద్యా శాఖ అధికారి వారి ద్వారా జూని యర్ రెడ్ క్రాస్ సొసైటీలను విద్యార్థినీ విద్యార్థులతో నియమించడం జరుగు తుందన్నారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీలను కోఆర్డినే టర్ను నియమించి ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా శిధిలమై ఉన్న రెడ్ క్రాస్ భవన స్థానే నూతన భవనానికి మం జూరైన నిధులతో నిర్మాణాని కి సహకారం అందించడం జరుగుతుందన్నారు.కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఉన్న స్థలంలో రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాథమిక చికిత్స వైద్య విధానాలు పాఠశాల కళాశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు నేర్పించాలని సూచిం చారు తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ నుండి మంజూరైన సం చార వైద్యవాహనం 104 సంచార వైద్య సేవలు తరహాలోనే వైద్య సేవలు అవసరాలు ఎక్కువగా ఉన్నచోట్ల వైద్యులు ఔషధాలు అందుబాటులో ఉన్న ఈ యొక్క సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని రెడ్ క్రాస్ చైర్మన్ కు సూచించారు. ఇకపై రెండు మాసాలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామన్నారు. సఖినేటిపల్లి లాకులు వద్ద గోదావరి హెడ్ వర్క్స్ నిరుపయోగంగా ఉన్న క్వార్టర్ల పాత భవనాలు రెడ్ క్రాస్ సేవల కొరకు వినియోగించు కునేందుకు సంప్రదింపులు జరుపుతామని తెలిపారు. ఖాళీ అయిన జిల్లా



కార్యదర్శి ఎంపిక కొరకు ముగ్గురు పేర్లు ప్రతిపాదిస్తే అందులో ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు. అధ్యక్షులు కోరు కొండ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ ను ముందంజ లో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం 432 మంది సొసైటీలో జిల్లా వ్యాప్తంగా సభ్యులుగా ఉన్నారన్నారు. మహాప్రస్థానం వాహన నిర్వహణకు సిబ్బంది నియమకానికి మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్ర మం లో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు. కార్యవర్గ సభ్యులు . పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పని చేయండి

- వచ్చేనెలా 14వ తేదీలోగా అన్ని గ్రామాల్లో గ్రామసభలు పూర్తిచేయాలి
- సభల్లో వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాలి
- రెవెన్యూ అధికారులలో జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు,అక్టోబర్ 29,(నవభూమి):**:రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆత్మకూరు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని పెండింగ్ భూసమస్యలపై నిర్వహిస్తున్న గ్రామసభలు చాలా గ్రామాల్లో పూర్తయ్యాయని,ఇంకా పెండిరగ్‌లో వున్న గ్రామాల్లో కూడా సభలు పూర్తి చేయాలన్నారు.ఏ గ్రామంలో గ్రామసభ పూర్తయిన వెంటనే ఆ గ్రామసభలో వచ్చిన అర్జీల పరిష్కారంపై తహశీల్దారు,సర్వేయరు ప్రత్యేక దృష్టి పెట్టి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చేనెల 14లోగా అన్ని గ్రామాల్లో గ్రామసభలు పూర్తి చేసి,30వ తేదీలోగా ఏ ఒక్క సమస్య పెండింగ్‌లో ఉండకుండా పరిష్కరించాలని ఆదేశించారు.కేంద్ర,రాష్ట్ర ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలన్నారు.రీసర్వేకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని,మండల సర్వేయర్లు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు.ఎఫ్‌లైన్ సర్వే,పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్‌లో పెండింగ్ ఉండకూడదన్నారు.తహశీల్దార్లు మ్యూటేషన్లు, చుక్కల భూముల సమస్య పరిష్కారం,రీసర్వే, ఫ్రీహోల్డ్ రీ వెరిఫికేషన్ మొదల్కైన అంశాలను అజెండాగా తయారు చేసుకుని పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని సూచించారు.ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండింగ్ అంశాలపై సమీక్ష చేయాలన్నారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విఐపి ప్రోఫార్మా,సిఎంఓ గ్రీవెన్స్ అనే రెండు ఫార్మట్లు తయారుచేసుకుని అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు.అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా సర్వే అధికారి వై నాగశేఖర్,ఆత్మకూరు ఆర్డీవో పావని, నెల్లూరు ఆర్డీవో అనూష,తహశీల్దార్లు,సర్వేయర్లు పాల్గొన్నారు.



## కార్తీక పౌర్ణమి ఏర్పాట్లు పరిశీలన



**నవభూమి – బాపట్ల :** మండల పరిధిలోని సూర్యలంకసముద్రతీరం వద్ద మంగళవారం కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను తాసిల్దార్ సలీమా, ఈవోపీఆర్డి శరత్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భాష తదితరులు పర్యవేక్షణ చేశారు.

## పౌర సరఫరాల గోదాం పాయింట్‌ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**ఎమ్మిగనూరు, అక్టోబరు 29 (నవభూమి):** పౌర సరఫరాల గౌదం పాయింటను మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గోదాం పాయింట్లో నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గౌదంలో ఉన్న రేషన్ నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే పక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శేష పాణి పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు మహేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెజే పురం గ్రామంలో పాడి రైతులకు అవగాహన సదస్సు

**మాడుగుల అక్టోబర్ 29 నవభూమి** మండలం లోని కె జే పురం గ్రామం లో పాల కేంద్రం వద్ద పాడి రైతులకు పాడి పశువుల పై మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర – 2047 సాధించే లక్ష్యం దిశగా పశు సంవర్ధక శాఖ ముఖ్య సూచికలైన పాలు , మాంసం , గుడ్లు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం 15% పెంచేందుకు పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పాడి రైతులు తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలంటే పశుగ్రాసాలు సాగు చేయాలన్నారు. అలాగే గ్రామం లోని యువకుల కు డైరీ ఫాం గురించి కూడా అర్థమయ్యేలా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.



### 90% అక్షరాస్యత ఉన్నది..వంద శాతం పెంచేందుకు

# అందరూ కృషి చేయాలి

◆ ఉల్లాస్‌పై ఎంపీడీవోలు,ఏపీఎంలకు జిల్లాస్థాయి శిక్షణకార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్

**నెల్లూరు,అక్టోబర్ 29,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలో ఇప్పటివరకు ఉన్నటువంటి లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 90% అక్షరాస్యత ఉన్నదని, దానిని వంద శాతం పెంచేందుకు అందరూ కృషి చేయాలని,జిల్లాలోని 18 సంవత్సరాలు దాటిన సుమారు 20 వేల మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులను చేయడానికి ఉల్లాస్ ( సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసనపై అవగాహన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు. ఉల్లాస్ పై ఎంపీడీవోలు, ఏపీఎంలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని డిఆర్డిఏ సమావేశపు హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యులుగా చేయడంలో ఎంపిడిఓలు,వయోజన విద్య ఎపిఒలు పూర్తి సహకారం అందించాలన్నారు. గ్రామాలలో నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘ సభ్యులు, అంగన్వాడీ ఆయాలు,నైట్ వాచ్మన్లు తదితరులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో జిల్లాలోని నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రం మాత్రమే కాకుండా 21వ శతాబ్దపు పౌరునికి అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ (ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు,ఆరోగ్య సంరక్షణ మరియు అవగాహన) వంటి ఇతర విభాగాలను కూడా అందించడం ఈ పథకం యొక్క లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ కూడా తయారు చేసారన్నారు. జిల్లాలో 2 మండలాల్లో సదరు యాప్ ను ప్రయోగాత్మక టెస్ట్ కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జిల్లాలో సాక్షరత భారత్ ద్వారా నిరక్షరాస్యతను తగ్గించి, అక్షరాస్యతా శాతం పెంచేందుకు అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో అమలు చేయుటలో ఎంపీడీవోలది కీలక పాత్రయని, అలాగే జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించుటలో వారి పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఈసారి డిఆర్డిఏ ను కూడా ప్రభుత్వం భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం నవంబర్ మాసంలో రెండు వారాలపాటు నిరక్షరాస్యుల వివరాల కోసం ప్రత్యేక సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరిని ఈ సర్వేలో భాగస్వామ్యం చేస్తేనే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సర్వే కు అమల్లో ఉన్న పథకాలకు ఎటువంటి సంబంధం లేదని,కేవలం నిరక్షరాస్యులను గుర్తించడానికి మాత్రమే అని వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఏపీఎంలు వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలబెట్టే అవకాశం ఉన్నదన్నారు. సర్వే పూర్తయిన తదుపరి స్వచ్ఛందంగా సేవ చేసే చురుకైన యువతను,రిటైర్ అయిన ఉద్యోగులను, ఆసక్తిగల ఔత్సాహితులను ఎంపిక చేసి శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. వయోజన విద్య జిల్లా ఉపసంచాలకులు మహమ్మద్ ఆజాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రభుత్వ బడుల్లో పనిచేసే ఆయాలు, కుక్స్, హెల్పర్లు, నైట్ వాచ్మెన్లు, అంగన్వాడీ వర్కర్లు తదితర లక్ష్య గ్రూపులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులులందరూ కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలోని ప్రతి అంగన్వాడి సెంటర్ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వయోజన విద్యా కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఉల్లాస్ ను పటిష్ఠంగా అమలు చేయడానికి మండల స్థాయిలో ఎంపిడిఓ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, జిల్లాలోని అందరు ఎంపీడీవోలు,డి ఆర్ డి ఎ,ఏపీఎంలు పాల్గొన్నారు.






# వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వాలు

◆ జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నెల్లూరు,అక్టోబర్ 29,(నవభూమి)::** నెల్లూరు జిల్లా,ఉదయగిరి నియోజకవర్గం పరిధిలో సీతారామపురం మండలం పరిధిలో బసినేనిపల్లి పంచాయితీలోని సంజీవరెడ్డి నగర్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం 53మందిని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని టిడిపి కుటుంబ సభ్యులుగా చేరారు. అనంతరం జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సభ్యత్వ నమోదులో 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువుకి ఆర్థిక సహాయం,నైపుణ్య శిక్షణ,ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు అందించాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త,గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరియు వడ్డెర సంఘం అధ్యక్షులు తురక వెంకటేశ్వర్లు కోరారు.



## ఘోర రోడ్డు ప్రమాదం..వ్యక్తి మృతి



**అద్దంకి,అక్టోబర్ 29 (నవభూమి)** అద్దంకి బలరామకృష్ణ పురం వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అద్దంకి నుండి ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని వెనక నుండి వేగంగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. సుమారు కిలో మీటరు మేర లారీ బండిని ఈడ్చుకెళ్ళింది. ఈ ప్రమాదంలో విప్పర్లవారి పాలెం కు చెందిన బోనిగల బ్రహ్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఖాదర్ బాషా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

## షిరిడీ సాయి ఆలయ నిర్మాణానికి విరాళాలు

### విరాళాలు అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు



**మాడుగుల అక్టోబర్ 29 నవభూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిరిడీ సాయి ఆలయ నిర్మాణానికి విరాళాలు సేకరించడం జరుగుతుంది.ఈ సందర్భంగా మాడుగుల గ్రామం సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేశారు.ఆలయ నిర్మాణానికి సర్పంచ్ ఎడ్ల కళావతి 15 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.అలాగే ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ ఆలయ నిర్మాణం లో ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు , గ్రామస్తులు సహాయ సహకరాలు అందిస్తున్నా రని మాజీ కో - ఆపరేటివ్ అధ్యక్షులు పడాల అప్పల నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమం లో పడాల చిట్టి బాబు , కొప్పు వెంకట రమణ , పడాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో అనిత భేటీ.. కీలక అంశాలపై చర్చ

**అమరావతి:నవభూమి** ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని హోంమంత్రి అనిత కలిశారు. మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో ఇవాళ(మంగళవారం) వీరిద్దరూ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, దీపావళి నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రమాదం జరిగినా అప్రమత్తంగా ఉండేలా 185 అగ్నిమాపక స్టేషన్ల సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు హోంమంత్రి వెల్లడించారు. 100 లేదా 101 నంబర్లకు ఫోన్లు చేసి టపాకాయల అక్రమ తయారీపై పోలీస్, ఫైర్ వ్యవస్థలకు ఫిర్యాదు చేసేలా చర్యలు తీసుకున్నట్లు హోంమంత్రి అనిత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.

## ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

- అద్దంకి పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన
- 2390 మంది హాజరు
- గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత
- 825 మందికి పైగా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం









**అద్దంకి, అక్టోబర్ 29 ( నవభూమి)** అద్దంకి పట్టణంలోని స్థానిక కామేపల్లి కళ్యాణ మండపంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మంగళవారం %బూూ×ూడచీ×ూఖచీూ% సంస్థలు సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు అద్దంకి నియోజకవర్గ నలుమూలల నుండి నిరుద్యోగ యువతీ,యువకుల నుండి అనూహ్య స్పందన వచ్చింది.ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 36 కంపెనీలు పాల్గొన్నాయి. వీటిలో సాఫ్ట్ వేర్ దిగ్గజ కంపెనీలైన జెన్ ప్యాక్ట్, అక్సెంచర్ పాల్గొనటం విశేషం. జాబ్ మేళాకు 2390 మంది అభ్యర్థులు హాజరు కాగా, 525మందికి గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. మరో 300 మందిని రెండవ రౌండ్ ఇంటర్వ్యూ కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళాతున్నామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని అది కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని గుర్తుచేశారు, జాబ్ మేళాలో పాల్గొన్న కొంతమందికి ఉద్యోగ అవకాశాలు రాకపోయినా నిరుత్సాహపడకుండా తిరిగి ప్రయత్నించాలని సూచించారు,జీవితంలో మనిషికి సక్సెస్ అనేది కేవలం కామా మాత్రమేనని పులిస్టాప్ అనేది లేనేలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని అది కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని గుర్తుచేశారు,అదేవిధంగా చంద్రబాబు సహాయ సహకారాలతో అద్దంకి నియోజకవర్గ యువత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళా నిర్వహిస్తామని హర్షవర్ధన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు,అసిస్ట్ సంస్థ ప్రతినిధులు జాష్టి కృష్ణ హరీష్, విష్ణుప్రియ, హెచ్ఆర్సి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విలీనం లేదిక!

**సాలూరు నవభూమి** తరగతుల విలీనంపై వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీవో 117ను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రక్రియ ప్రారంభించింది. మూడు నెలల్లో ఆ జీవో రద్దుచేసి, అనంతరం కొత్త జీవోలు జారీ చేయనుంది. మొత్తంగా విద్యావ్యవస్థను గాడిన పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇచ్చిన హామీ మేరకు...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇటీవల జీవో 117 రద్దుపై పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు, ఉపాధ్యాయ సంఘాల నేతలతో చర్చించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి జీవో 117ను రద్దుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు ప్రకటించారు. విలీనం తరగతులను వెనక్కి తీసుకొస్తే ఏర్పడే సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. మొత్తంగా 3,4,5 తరగతుల విలీనం రద్దుకు అడుగులు పడుతున్నాయి. జీవో 117 రద్దుతో ప్రాథమిక పాఠశాలలకు పూర్వ వైభవం రానుంది. జిల్లాలో 129 పాఠశాలలకు చెందిన 3,4,5 తరగతులు వెనక్కి రానున్నాయి. దీంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగనుంది. జీవో 53 ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య కూడా పెరగనుంది. ప్రాథమికోన్నత పాఠశాలలకు రోల్ బట్టి సబ్జెక్ట్‌ల వారీగా ఉపాధ్యాయులు రానున్నారు.

